
# అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily


Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263



పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ శుక్రవారం 30-10- 2026 సంపుటి : 6 సంచిక : 255 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00


## ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది విద్యే




మిగతా 2లో

- లక్ష్యం ఉన్నత విద్య.. మార్గం అవగాహన
- గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ తెలుసుకోవాలి.
- విద్యార్థులు వ్యక్తిగత భద్రతపై అవగాహన పెంచుకోవాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్,
- గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

## వెనక్కి తగ్గేది లేదు...

- అక్టోబర్ 30న మాక్ పార్లమెంట్ నిర్వహణ
- వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీకి తరలిరానున్న ప్రజలు
1. నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన
2. ఓటర్ల జాబితాల్లో అక్రమాలపై ప్రతిపక్షాల పోరు
3. ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యం: రాహుల్ గాంధీ
4. నిరసన వాయిదా ఉండదు: మల్లికార్జున ఖర్గే



2లో

## రాష్ట్రంలో కరువు పరిస్థితులు..
## రైతులకు పరిహారం ఏదీ?



- రైతులకు నిధుల కొరత.. ప్రభుత్వ విందులకు మాత్రం వందల కోట్లు!
- పెట్టుబడుల పేరుతో ఆర్భాటం.. ఫైవ్‌స్టార్ హోటళ్లలో వేడుకలు
- ఫలక్‌నుమా ప్యాలెస్ నుంచి తాజ్ ప్యాలెస్ వరకు గ్రాండ్ ఈవెంట్లు
- కర్షకుల కష్టాలు పట్టవా? గ్లోబల్ సమ్మిట్ కోసం భారీ ఖర్చులా?
- కరువు వేళ ఖరీదైన విందులు.. ప్రభుత్వ తీరుపై విమర్శలు
- పంట నష్టపరిహారానికి పైసల్లేవు.. ఆర్భాటాలకు మాత్రం నిధుల వరద!
- డిసెంబర్‌లో గ్లోబల్ సమ్మిట్.. ముందే కర్టన్ రైజర్ కార్యక్రమాల హడావుడి
- రైతాంగాన్ని గాలికొదిలేసి విందులు, వినోదాలకే ప్రాధాన్యమా?
- పెట్టుబడులు వస్తాయో రావో.. ఖర్చులు మాత్రం కోట్లలో!

హైదరాబాద్, అభ్యుదయం


రాష్ట్ర ప్రజలు కరువు కోరల్లో చిక్కుకొని కొట్టుమిట్టాడుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు మాత్రం ఫైవ్‌స్టార్ హోటళ్లలో విందు, వినోదాల్లో మునిగి తేలుతున్నారనే విమర్శలొస్తున్నాయి. రైతులకు పంట నష్ట పరిహారం ఇచ్చేందుకు పైసా లేదంటున్న ప్రభుత్వం.. విందులకు మాత్రం రూ.వందల కోట్లు మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వస్తాయో రాని పెట్టుబడుల కోసం గ్లోబల్ సమ్మిట్ పేరిట విచ్చలవిడిగా నిధులు ఖర్చు చేస్తున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కరువు కాలంలో రాష్ట్రాన్ని, రైతాంగాన్ని గాలికొదిలేసి గ్లోబల్ సమ్మిట్ పేరుతో విచ్చలవిడితనం చేస్తున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

ఫైవ్‌స్టార్ హోటళ్లలో విందులు

మిగతా 2లో

## 405 టీఎంసీల వినియోగ లక్ష్యంతో
## నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం

- వాటాకు మించి ఏపీ జలాల తరలింపు
- ఏపీ తక్కువే వాడిందని ఉత్తమ్ వత్తాసు
- సర్కార్ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఆపసోపాలు
- శ్రీశైలం నీటి లెక్కలపై మభ్యపెట్టే యత్నం
- విద్యుదుత్పత్తి ద్వారా దిగువకు జలాలు
- వాటినీ వినియోగాల కింద చూపే కుట్ర
- ఇరిగేషన్ అధికారుల ఎదుటే నవ్వులపాలు
- నెటిజన్ల నుంచి వెల్లువెత్తుతున్న విమర్శలు
- నాగార్జునసాగర్‌కు వదిలిన జలాలనూ వినియోగ ఖాతాలో చూపుతున్న సర్కార్
- సాగర్ ఎడమ కాలువకు క్రాప్ హాలిడే ఏపీ కుడి కాలువ కింద పంటల సాగు



అంకెలను చూస్తే అదే అనిపిస్తుంది. కానీ అసలు మర్మం అక్కడే ఉన్నది. అదేమంటే శ్రీశైలం జలవిద్యుదుత్పత్తి ప్రాజెక్టు. ఇక్కడ నుంచి నీటిని నిల్వ చేసి విద్యుదుత్పత్తి ద్వారా దిగువన నాగార్జునసాగర్‌కు అందించడమే దీని లక్ష్యం. విద్యుదుత్పత్తికి వినియోగించిన నీళ్లు లెక్కల్లోకి రావు. కేవలం విద్యుదుత్పత్తి ద్వారా ఆవిరి రూపంలో నష్టపోయిన జలాలను మాత్రమే లెక్కిస్తారు

హైదరాబాద్, అభ్యుదయం

సాగు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు మొత్తం కలుపుకొని 405 టీఎంసీల వినియోగ లక్ష్యంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. సాగర్ నీటి అవసరాలను తీర్చేందుకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా శ్రీశైలం డ్యామ్‌ను నిర్మించారు. అదీగాక శ్రీశైలంలో నిల్వ చేసిన నీటితో జలవిద్యుత్తును ఉత్పత్తిచేస్తూ నీటిని దిగువకు విడుదల చేయా లి. ఆ విధంగా 280 టీఎంసీలను సాగర్‌కు వదలాల్సి ఉంటుంది. అదీగాక ఉమ్మడి ఏపీ ప్రభుత్వమే సాగర్ కుడికాలువ కింద ఉన్న కృష్ణా డెల్టా ప్రయోజనాల కోసం శ్రీశైలం ప్రాజెక్టును జలవిద్యుత్తు ప్రాజెక్టుగా నాడు ప్రతిపాదించింది. 1969లో బచావత్ ట్రిబ్యునల్‌కు సైతం ఆ మేరకే

- మిగతా 2లో పేజీలో

## ఏ ఎమ్మెల్యేకు నిధులిచ్చే పరిస్థితి లేదు.



- కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు నిధుల కొరత.. టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందన
- ఒక్క అనిరుధ్‌కే కాదు.. చాలా చోట్ల ఇదే సమస్య
- ఏ ఎమ్మెల్యేకూ నిధులు ఇచ్చే పరిస్థితి లేదు
- నిధుల కొరత వాస్తవమే.. అంగీకరించిన టీపీసీసీ చీఫ్
- అనిరుధ్ రెడ్డి వ్యవహారం క్రమశిక్షణా కమిటీ చూస్తుంది
- కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల కష్టాలు.. టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలతో చర్చ
- రోడ్ల పనులకు నిధులేవీ? ఎమ్మెల్యేల అసంతృప్తికి తాజా వ్యాఖ్యలే

మిగతా 2లో

## మూసీ'ని ఆపండి..
## కరువు రైతును ఆదుకోండి: కేటీఆర్




హైదరాబాద్, అభ్యుదయం

: రాష్ట్రం కరువుతో అల్లాడుతుంటే మూసీ సుందరీకరణకు లక్షల కోట్లు వెచ్చించడం ఎందుకని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. సాగునీరు లేదని రైతులు, తాగునీరు లేదని ప్రజలు ఆవేదన చెందుతుంటే ప్రభుత్వం లక్షన్నర కోట్ల మూసీ సుందరీకరణకు ప్రాధాన్యమివ్వడం ఏమిటని ప్రశ్నించారు. డీపీఆర్ బయటపెట్టకుండా, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా పనులు చేపట్టడంపై నిప్పులు చెరిగారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్

మిగతా 2లో

- రైతు డిక్లరేషన్ నుంచి సెల్ఫ్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పాలన
- అన్నిటికీ హాలిడేలు ప్రకటించిన ప్రభుత్వానికే హాలిడే ఇవ్వాలి
- రాష్ట్రం ఆగమవుతుంటే నీరో చక్రవర్తి తరహాలో రేవంత్ తీరు
- పంటలు ఎండిపోతుంటే.. మూసీ సుందరీకరణ ఎందుకు?
- గ్లోబల్ సమ్మిట్లు పెట్టకుండానే లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం
- డీపీఆర్ లేకుండానే లక్షన్నర కోట్ల ప్రజాధనం దోపిడీకి సెచ్ మూడేండ్లలో
- కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రానికి తెచ్చిన పెట్టుబడులు, ఇచ్చిన ఉద్యోగాల వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు డిమాండ్



## 24 గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణే లక్ష్యం

- అర్నబ్ తుపానుతో విద్యుత్ శాఖకు రూ.500 కోట్ల నష్టం
- పశ్చిమగోదావరి జిల్లాలో 3,700 స్తంభాలు ధ్వంసం
- రంగంలో 1,700 మంది సిబ్బంది.. తెలంగాణ నుంచి మరో 500 మంది
- రూ.500 కోట్ల మేర విద్యుత్ శాఖకు నష్టం
- తెలంగాణ నుంచి 500 మంది సిబ్బందితో పునరుద్ధరణ పనులు
- 24 గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణే లక్ష్యం

2లో

# రాష్ట్రంలో కరువు పరిస్థితులు..
## రైతులకు పరిహారం ఏదీ?

పెట్టుబడుల కోసమంటూ డిసెంబర్ 7,8,9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం కర్టన్ రైజర్ ఈవెంట్ల పేరిట పెద్ద పెద్ద హోటళ్లలో వేడుకలు నిర్వహిస్తున్నది. ఈ నెల 24వ తేదీన హైదరాబాద్‌లో ఫలక్‌నుమా ప్యాలెస్‌లో రక్ష ఎక్స్‌పో పేరిట, తాజాగా గురువారం ఢిల్లీలో మరో పెద్ద హోటల్ తాజ్ ప్యాలెస్‌లో కార్యక్రమాలు నిర్వహించారు. వీటిని అంగరంగ వైభవంగా నిర్వహించడం గమనార్హం. ఈ రెండు కార్యక్రమాల నిర్వహణ, అతిథుల విడిది, విందు కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేశారనే విమర్శలున్నాయి.

వాస్తవానికి ఒకవైపు డిసెంబర్ 7 నుంచి 9 వరకు గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నారు. అలాంటప్పుడు పెట్టుబడి పెట్టాలనే ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు నేరుగా గ్లోబల్ సమ్మిట్‌కే వస్తారు. వారిని గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని పిలిచేందుకు పెద్ద పెద్ద హోటళ్లలో భారీ ఖర్చుతో కార్యక్రమాలు నిర్వహించడం ఏమిటనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తే, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, నిధుల కొరత వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భవనాల్లో ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ, ప్రభుత్వ పెద్దలు మాత్రం ఆడంబరంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ దుబారా ఖర్చు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పంట నష్టానికి పైసల్లేవ్... విందులకు మాత్రం వందల కోట్లు

కాంగ్రెస్ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో సాగునీళ్లు కరువై, కరెంటు కోతలతో వ్యవసాయం ఆగమైంది. పంటలు ఎండిపోయి రైతులు భారీగా నష్టపోతున్నారు. పరిహారం కోసం ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారు. కానీ,



ప్రభుత్వం నయా పైసా పరిహారం ప్రకటించలేదు. కనీసం రైతులకు భరోసా కూడా ఇవ్వడంలేదు. రైతులకు పంట నష్ట పరిహారం ఊసెత్తని సర్కార్.

. రూ.వందల కోట్లు ఖర్చు చేస్తూ ఫైవ్‌స్టార్ హోటళ్లలో గ్లోబల్ సమ్మిట్ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తుండటం విమర్శలకు తావిస్తున్నది.

## వెనక్కి తగ్గేది లేదు...

న్యూ ఢిల్లీ,ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేసే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే తమ పోరాట లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓట్ల చోరీ, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించిన తీరుపై కూడా ఖర్గే విమర్శలు చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, ఈ అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు తమకు మద్దతుగా ఉన్నాయని వెల్లడించారు. పండుగల సీజన్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తే ఢిల్లీలో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటాయని పలు వ్యాపార సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ర్యాలీని మరో తేదీకి మార్చాలని రాహుల్ గాంధీని కోరాయి. పెద్ద ఎత్తున జనసమీకరణ వల్ల వ్యాపార వాతావరణం దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని వ్యాపారులు పేర్కొన్నారు. అయితే ఈ విజ్ఞప్తుల నేపథ్యంలోనూ నవంబర్ 1న నిరసన కొనసాగుతుందని ఖర్గే స్పష్టం చేశారు.

## కాసిపేటను కరువు మండలంగా ప్రకటించక పోతే ఆందోళనలు : బీఆర్ఎస్



కాసిపేట : మంచిర్యాల జిల్లా కాసిపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అగ్గి సత్తయ్యఅధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. కాసిపేట మండలం ఏజెన్సీ ప్రాంత పరిధిలో ఉండటంతో పాటు అధిక సంఖ్యలో ఆదివాసీ గిరిజనులు నివసిస్తున్నారని, ఇలాంటి ప్రాంతాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం సరికాదని పేర్కొన్నారు.కరువు మండలాల ఎంపికకు ప్రభుత్వం అనుసరించిన ప్రమాణాలేమిటో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లాలో మొత్తం 18 మండలాలు ఉండగా 11 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గం లో నెన్నెల, వేమనపల్లి మండలాలను మాత్రమే ఎంపిక చేశారని, కాసిపేటతో పాటు మిగిలిన మండలాలను విస్మరించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఈ విషయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే స్పందించి, మండలానికి జరిగిన అన్యాయంపై సమాధానం చెప్పాలన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కాసిపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, బెల్లంపల్లి నియోజకవర్గంలోని అర్హత కలిగిన అన్ని మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కాసిపేట మేజర్ పంచాయతీ అధ్యక్షులు అగ్గి సత్తయ్య, బీఆర్ఎస్ మండల కార్యదర్శి మోటూరి వేణు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంటెంకి వాసుదేవ్, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రామచంద ర్, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, నాయకులు లంక లక్ష్మణ్, జాడి రామచందర్, అచ్యుత్ రావు, గోమాస సుధాకర్, దుర్గం రవి, నిచ్చకొల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ‘మూసీ’ని ఆపండి..
## కరువు రైతును ఆదుకోండి: కేటీఆర్

నేతలను అడ్డుకోవడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు.

420 హామీలకు హాలిడే.. ఆరు గ్యా రెంటీలకు హాలిడే.. క్రాప్ హాలిడే, పవర్ హాలిడే, పీఆర్సీకి హాలిడే, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు హాలిడే.. ఇలా అన్నిటికీ హాలిడే ప్రక టించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే మనం శాశ్వతంగా హాలిడేలు ఇవ్వాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో

గురువారం శాసన మండలి లో విపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, జీవన్‌రెడ్డి, నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, దూదిమెట్ల బాలరాజు యాదవ్, చిరుమళ్ల రాకేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్లు ప్రకటించిన కాంగ్రెస్.. ఇప్పుడేమో రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్లు తీసుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ పంటలు తామే కాపాడుకుంటామని రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సిన దుస్థితి నేడు ఏర్పడిందని మండిపడ్డారు.ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్.. ఎన్నో హామీలిచ్చారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేసిన ప్రజలకు ఒక మంచి పనైనా చేశారా? 420 హామీలకు హాలిడే, ఆరు గ్యారెంటీలకు హాలిడే, క్రాప్‌హాలిడే, పవర్ హాలిడే, పీఆర్సీకి హాలిడే, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు హాలిడే.. ఇలా అన్నిటికీ హాలిడే ప్రకటించిన ఈ 420 సర్కార్‌కే మనం శాశ్వతంగా హాలిడే ఇస్తే దరిద్రం పోతది.రోమ్ నగరం తగులబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయిస్తూ కూర్చున్న తీరుగా సీఎం రేవంత్‌బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. గోదావరి నుంచి సుమారు 750 టీఎంసీలు, కృష్ణా నది నుంచి 250 టీఎంసీల నీటిని ప్రభుత్వం నిర్లక్ష్యంతో దిగువకు వదిలేసిందని విమర్శించారు. నీటిని ఎత్తిపోసుకోవాలని నాలుగు నెలల క్రితం తాము హెచ్చరించినా పట్టించుకోకపోవడం వల్లే రాష్ట్రం ఇవాళ కరువును ఎదుర్కొంటున్నదని మండిపడ్డారు. ‘ఒకవైపు రాష్ట్రం కరువుతో అల్లాడుతున్నదని చెప్తున్నరు.

కరువు మండలాలను ప్రకటిస్తున్నరు. అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తున్నరు. మరోవైపు మూసీ సుందరీకరణ పేరుతో భారీ ప్రాజెక్టుకు తెరతీస్తున్నారు. ఇదేం పాలన? ఇదేం విచిత్రం?’ అని నిలదీశారు.

## 24 గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణే లక్ష్యం

భీమవరం, అర్నబ్ తుపానుతో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి, 24 గంటల్లో సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి, పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించి, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, రహదారులు, పంట పొలాలను పరిశీలించారు. పాలకొల్లు, భీమవరం, నరసాపురం ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించారు. బాధిత ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం భీమవరం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాలు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించారు.

### రూ.500 కోట్ల మేర నష్టం:

తుపాను కారణంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు ప్రాథమికంగా సుమారు రూ.500 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు మంత్రి తెలిపారు. పూర్తిస్థాయి అంచనాల అనంతరం నష్టం వివరాలు వెల్లడవుతాయన్నారు. ప్రస్తుతం 1,700 మంది సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని మూడు డిస్కమ్‌ల నుంచి అదనంగా మరో 500 మందిని రప్పిస్తున్నట్లు వివరించారు. దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం, తెగిపోయిన తీగలను సరిచేయడం, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

### పశ్చిమగోదావరిలో భారీ నష్టం:

అర్నబ్ తుపాను ప్రభావం పశ్చిమగోదావరి జిల్లాలో విద్యుత్ వ్యవస్థపై తీవ్రంగా పడిందని మంత్రి తెలిపారు. జిల్లాలో సుమారు 3,700 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించారని, దాదాపు 400 గ్రామాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడిందని వెల్లడించారు. తుపాను తీరం దాటిన నరసాపురం, పరిసర గ్రామాల్లో నష్టం అధికంగా ఉందన్నారు. పునరుద్ధరణ వేగం పెంచాలని సూచించారు.

## ఏ ఎమ్మెల్యేకు నిధులిచ్చే పరిస్థితి లేదు..

జడ్చర్ల నియోజకవర్గంలో 30 వేల మందితో దీక్షలకు కూర్చుంటా. చచ్చిపోయేంత వరకు కూర్చుంటా.. నిధులియ్యాల్సిందే. రోడ్లు కంప్లీట్ చేయాల్సిందే. నా గురువు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ఆయననే అడుగుతున్నా.. అంటూ నిధులను విడుదల చేయకపోవడంపై జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.కాంగ్రెస్ సర్కార్‌లో నిధుల వ్యవహారం ఎలా ఉందో తాజాగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన కామెంట్స్ చెప్పకనే చెబుతున్నాయి. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ.. అనిరుధ్ అంశం క్రమశిక్షణా కమిటీ చూసుకుంటదన్నారు.. కొంత నిధుల కొరత ఉన్నది వాస్తవం.. ఒక్క అనిరుధ్ రెడ్డి దగ్గరే కాదు చాలా చోట్ల నిధుల సమస్య ఉంది.. ఏ ఎమ్మెల్యేకు కూడా నిధులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రేవంత్ ప్రభుత్వం పనితీరు ఎలా ఉందో స్వయంగా టీపీసీసీ చేసిన వ్యాఖ్యలు చెప్పకనే చెబుతున్నాయి.

## ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది విద్యే

గోవిందరావుపేట అక్టోబర్ 29

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది విద్యేనని, విద్యార్థులు ఆసక్తితో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గోవిందరావు పేట మండలం పసర జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ‘సురక్షిత్ బచ్‌పన్ అభియాన్’లో భాగంగా నిర్వహించిన విద్యార్థుల అవగాహన కార్యక్రమానికి మంత్రి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ జీవితంలోని ప్రతి దశలో చదువు, జ్ఞానం మనకు అండగా నిలుస్తాయని తెలిపారు. ఎలాంటి కష్టాలు ఎదురైనా విద్యావంతులు తమ జ్ఞానంతో ఉపాధి పొందుతూ స్వశక్తితో జీవించగలుగుతారని పేర్కొన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలని, తాము సంపాదించిన జ్ఞానాన్ని పది మందికి పంచాలని సూచించారు. ఇతరులకు జ్ఞానాన్ని అందించడంలో సంతృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరూ చదువుకు ప్రాధాన్యమివ్వాలని కోరారు.పాఠశాలల్లో, బస్సులు, ఆటోల్లో ప్రయాణించేటప్పుడు, ఇళ్లు, పరిసరాల్లో ఎదురయ్యే వివిధ రకాల వేధింపులను గుర్తించేలా విద్యార్థులు వ్యక్తిగత భద్రతపై అవగాహన పెంచుకోవాలని మంత్రి సూచించారు. ఇలాంటి విషయాలను విద్యార్థులకు తెలియజేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## 405 టీఎంసీల వినియోగ లక్ష్యంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం

నివేదించింది.కేంద్ర ప్లానింగ్ కమిషన్ సైతం జలవిద్యుత్తు ప్రాజెక్టుగానే శ్రీశైలం ప్రాజెక్టుకు అనుమతులు మం జూరు చేసింది. వాటిని పరిగణనలోకి తీసుకు న్న ట్రిబ్యునల్ సైతం శ్రీశైలం ప్రాజెక్టుపై సాగునీటికి కేటాయింపులు చేయనేలేదు. ఈ మేరకు 1976లో అవార్డు ప్రకటించింది. శ్రీశైలం ప్రాజెక్టు విద్యుత్తు ఉత్పాదనతోపాటు, కృష్ణా జలాలు సముద్రంలోకి వృథాగా పోకుండా క్యారీ ఓవర్ స్టోరేజీగా ఉపయోగడుతుంది కా బట్టి ఈక్విటబుల్ అప్రొప్రియేట్ సూత్రం కింద 33 టీఎంసీలు ప్రాజెక్టుకు కేటాయించింది. భవిష్యత్తులో కచ్చితమైన ఆవిరి నష్టాలను లెక్కించినప్పుడు, అందులో ఆ జలాల నూ పునఃపంపిణీ చేయాల్సి ఉంటుందని ట్రిబ్యునల్ అవార్డులోనే స్పష్టంచేసింది. శ్రీశైలం నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ దిగువకు విడుదల చేసే జలాలను వినియోగాల కింద లెక్కగట్టరు. మొత్తంగా శ్రీశైలం డ్యామ్ ను కేవలం విద్యుత్తు ఉత్పాదక ప్రాజెక్టుగానే బచావత్ ట్రిబ్యునల్, కేంద్ర సంస్థలు సైతం పరిగణించాయి.

నిబంధనలకు విరుద్ధంగా వినియోగ లెక్కలు

కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) కూడా శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుదుత్పత్తికి వినియోగించిన నీటిని లెక్కించడం లేదు. కేవలం శ్రీశైలం రిజర్వాయర్‌పై ఏర్పా టు చేసిన ఏపీ, తెలంగాణ ఔట్‌లెట్ల ద్వారా మళ్లించిన జలాలను మాత్రమే లెక్కిస్తున్నది. ఇటీవల బోర్డు 21వ మీటింగ్ ఎజెండాలోనూ ఆ మేరకే వినియోగాలను పొందుపరిచింది. ఇక్కడ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారని నిపుణులు సైతం తేల్చి చెప్తున్నారు.

### ఇదీ అసలు లెక్క

ఎగువన జూరాలకు వచ్చిన జలాలను ఒడిసి పట్టడంలో రేవంత్ సర్కార్ తీవ్ర వైఫల్యం చెందింది. దీంతో అక్కడి జలాలు దిగువన శ్రీశైలం రిజర్వాయర్‌కు వచ్చి చేరాయి. ఆ జలాలను విద్యుదుత్పత్తి ద్వారా దిగువన నాగార్జునసాగర్‌కు విడుదల చేశారు. ఇప్పటివరకు మొత్తంగా సాగర్‌కు 221 టీఎంసీలు వచ్చి చేరాయి. అందులో 116 టీఎంసీలను విద్యుదుత్పత్తి ద్వారానే దిగువకు విడుదల చేశారు. అంటే ఆ జలాలను వినియోగాల లెక్కల్లో చేర్చవద్దు. అవిపోగా శ్రీశైలం ప్రాజెక్టు నుంచి ఇరు రాష్ట్రాలు వినియోగించుకున్న జలాలు మొత్తం 84 టీఎంసీలు. అందులో ఏపీ 72 టీఎంసీలు మళ్లించుకోగా, తెలంగాణ కల్వకుర్తి ద్వారా మళ్లించింది కేవలం 12 టీఎంసీలు మాత్రమే. అయినా మంత్రి ఉత్తమ్ మాత్రం శ్రీశైలం నుంచి 127.57 టీఎంసీలను వాడినట్టు లెక్కలు చెప్తున్నారు. విద్యుదుత్పత్తి ద్వారా సాగర్‌కు విడుదల చేసిన 116 టీఎంసీలనూ వినియోగ ఖాతాలో చూపుతూ అంకెల గారడీకి తెరలేపారు.

### సాగర్ నీటిపైనా తప్పుడు లెక్కలు

నాగార్జునసాగర్ రిజర్వాయర్ కింద నీటి వినియోగాలపైనా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తప్పు డు లెక్కలనే వల్లెవేశారు. ఇక్కడా తన అజ్ఞానా న్ని మరోసారి బయటపెట్టుకున్నారు. వాడినవే దాదాపు 24 టీఎంసీలు. ఎడమ కాలువ కింద వినియోగించినవి కేవలం 16 టీఎంసీలు మా త్రమే.

# 24 గంటల్లోనే కేపీహెచ్‌బీ పోలీసుల మెరుపు దాడి

# నలుగురు నిందితుల అరెస్ట్

?అభ్యుదయం ప్రతినిధి, కూకట్‌పల్లి (అక్టోబర్–29) :
నగరంలో రాత్రివేళల్లో ఒంటరిగా తిరిగే వారిని లక్ష్యంగా చేసుకుని భయభ్రాంతులకు గురిచేస్తున్న దోపిడీ ముఠా ఆటను కేపీహెచ్‌బీ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా కట్టడి చేశారు. విద్యార్థిని బెదిరించి ఆన్‌లైన్ ద్వారా నగదు దోచుకున్న నిందితులను పక్కా సాంకేతిక ఆధారాలతో 24 గంటల వ్యవధిలోనే కటకటాల వెనక్కి నెట్టారు.


**ఘటన నేపథ్యం:**
పోలీసుల కథనం ప్రకారం.. డేటా సైన్స్ శిక్షణ కోసం హైదరాబాద్ వచ్చి కేపీహెచ్‌బీలోని డీ-ఫిన్ హాస్టల్‌లో నివాసముంటున్న షేక్ గనీ అనే యువకుడు 28వ తేదీ అర్ధరాత్రి సుమారు ఒంటి గంట ప్రాంతంలో భోజనం చేసి ద్విచక్ర వాహనంపై తిరిగి హాస్టల్‌కు బయలుదేరాడు. 4వ ఫేజ్‌లోని మలేషియన్ టౌన్‌షిప్ బస్‌స్టాప్ వద్దకు చేరుకోగానే ఆటోలో వచ్చిన నలుగురు వ్యక్తులు అతడిని అడ్డగించారు. విచక్షణారహితంగా దాడి చేసి, ప్రాణభయం చూపించి బాధితుడి ఫోన్‌పే ద్వారా బలవంతంగా రూ.6,000 బదిలీ చేయించుకుని ఉడాయించారు.

**రంగంలోకి క్రైమ్ టీమ్ -- కానిస్టేబుళ్ల ప్రత్యేక ప్రతిభ:**

బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కేపీహెచ్‌బీ క్రైమ్ పోలీసులు సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ ఆపరేషన్‌లో పోలీస్ కానిస్టేబుళ్లు ్రాజ 9552 ఎస్. అనిల్, ్రాజ 757 కె. శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ చూపారు. నిందితుల ఫోన్ లొకేషన్లు, కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ కేపీహెచ్‌బీ నెక్సస్ మాల్ సమీపంలో వారిని చాకచక్యంగా చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**

అరెస్టయిన వారిలో వల్లేటి రాజేష్ (24), బోయిన బాలరాజు అలియాస్ బూత్‌పల్లి బాలు (29), కోనతం మణికంఠ (26)లతో పాటు మరో మైనర్ (జజూ) ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. వీరి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన ఆటో రిక్షా (ం+ 34 ం 3870)తో పాటు వివిధ కంపెనీలకు చెందిన ఐదు స్మార్ట్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వేగంగా స్పందించి కేసును కొలిక్కి తెచ్చిన కానిస్టేబుళ్లు అనిల్, శ్రీనివాసరావులతో పాటు క్రైమ్ బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.






**అప్రమత్తంగా ఉండండి -- పోలీసుల సూచన:**
రాత్రివేళల్లో నిర్మానుష్య రహదారులపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలు లేదా ఇతర వాహనాల్లో అడ్డగిస్తే సంయమనం పాటిస్తూ రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసులు సూచించారు. బలవంతపు దోపిడీలు, సైబర్ బెదిరింపులు ఎదురైతే భయపడకుండా వెంటనే డయల్ 112 లేదా 1930 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## నాగెళ్లముడుపు లో బెల్టు షాపుపై పోలీసుల దాడి

18 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం.. ఒకరి పట్టివేత

తర్లుపాడు ఎస్ఐ సీహెచ్ శివ బసవరాజు వెల్లడి




తర్లుపాడు, అక్టోబర్ 29:
తర్లుపాడు మండలం, నాగెళ్లముడుపు గ్రామంలో బెల్టు షాపుపై పోలీసులు దాడి చేసి 18 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో తిరుమల రామాంజనేయులు (40) అనే వ్యక్తిని పట్టుకున్నట్లు తర్లుపాడు ఎస్ఐ సీహెచ్ శివ బసవరాజు తెలిపారు.ఎస్ఐ సీహెచ్ శివ బసవరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు పోలీసుల నిఘా కొనసాగుతుందని వెల్లడించారు.ఈ దాడిలో ఏఎస్ఐ మునాఫ్, కానిస్టేబుల్, స్పర్జన్ రాజ్ , ఈ.లక్ష్మణ్ నాయక్, డి. నాసర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం అభివృద్ధికి ఒక అవకాశం ఇవ్వండి: ఇండిపెండెంట్ అభ్యర్థి గోళ్ల అపర్ణ



మార్కాపురం బ్యూరో, అక్టోబర్ 29:
మార్కాపురం పట్టణ అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థి గోళ్ల అపర్ణ తెలిపారు. మార్కాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఇప్పటివరకు అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజల సమస్యలను గుర్తించి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, పట్టణంలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మార్కాపురాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని అపర్ణ పేర్కొన్నారు.

## మైనార్టీలకు వైస్ ఎంపీపీ కేటాయిస్తారా?

మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తారా?

13 మంది ఎంపీటీసీలు ఏకగ్రీవం.. వారిలో ఒక్కరే మైనార్టీ!

నియోజకవర్గంలో మైనార్టీ నేతల్లో నిరాశ

వైస్ ఎంపీపీ పదవిపై ఆసక్తికర చర్చ




మార్కాపురం బ్యూరో అక్టోబర్ 29 :: మండల పరిషత్ రాజకీయాల్లో వైస్ ఎంపీపీ పదవి చుట్టూ చర్చ మొదలైంది. మండలంలో 13 మంది ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎన్నికవగా, వారిలో ఒక్కరే మైనార్టీ వర్గానికి చెందిన ఎంపీటీసీ ఉండటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో మైనార్టీలకు వైస్ ఎంపీపీ పదవి కేటాయిస్తారా? వారికి రాజకీయ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే అభిప్రాయం వ్యక్తమవుతున్న వేళ, మండలంలో మైనార్టీలకు దక్కిన ఏకైక ఎంపీటీసీ స్థానంపై చర్చ సాగుతోంది. స్థానిక రాజకీయాల్లో మైనార్టీ వర్గానికి ప్రాతినిధ్యం లభించినప్పటికీ, కీలకమైన వైస్ ఎంపీపీ పదవిలోనూ అవకాశం కల్పిస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.నియోజ కవర్గ పరిధిలోని మైనార్టీ నాయకులు తమ వర్గానికి రాజకీయంగా తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభించాలని ఆశిస్తున్నట్లు చర్చ జరుగుతోంది.

ఏకగ్రీవ ఎన్నికలతో మండల రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేపథ్యంలో, పదవుల కేటాయింపులో సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది.

అయితే, వైస్ ఎంపీపీ పదవిపై తుది నిర్ణయం సంబంధిత ప్రజాప్రతినిధులు, రాజకీయ వర్గాల నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. మైనార్టీలకు అవకాశం కల్పిస్తారా? లేక మరో వర్గానికి పదవి దక్కుతుందా? అన్నది అధికారిక నిర్ణయం వెలువడిన తర్వాతే స్పష్టత రానుంది.కంభం మండలంలో గణనీయమైన మైనార్టీ ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ, రాజకీయ పదవుల కేటాయింపులో తమ వర్గానికి తగిన ప్రాధాన్యత లభించడం లేదనే నిరాశ మైనార్టీ నాయకుల్లో వ్యక్తమవుతున్నట్లు చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో వైస్ ఎంపీపీ పదవిని మైనార్టీ వర్గానికి కేటాయిస్తే తమకు న్యాయం చేకూరినట్లవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. మండలంలో 13 మంది ఎంపీటీసీలు ఏకగ్రీవం కాగా, వారిలో ఒక్కరే మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి కావడం గమనార్హం. ఈ పరిస్థితుల్లో మైనార్టీలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తూ వైస్ ఎంపీపీ పదవిపై అవకాశం ఇస్తారా? అన్నది ఇప్పుడు కంభం మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

మైనార్టీలకు వైస్ ఎంపీపీ పదవి దక్కుతుందా? వారి ఆశలు నెరవేరుతాయా? అన్నది ప్రస్తుతం మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## గుడ్లూరు చెరువు చెక్ పోస్ట్ వద్ద ఎస్.ఎస్.టి (ఫ్లూ) తనిఖీ

ఆకస్మికంగా పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి





ఒంగోలు బ్యూరో,అక్టోబర్ 29:
స్థానిక సంస్థల ఎన్నికలు నిష్పాక్షికంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేసే క్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి, గుడ్లూరు తహసీల్దార్‌తో కలిసి గుడ్లూరు సరిహద్దుల్లోని చెరువు చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ (ఎస్ ఎస్ టి) తనిఖీలను గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద జరుగుతున్న వాహనాల తనిఖీ సరళిని, రిజిస్టర్లలో వివరాల నమోదు విధానాన్ని జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం తనిఖీ బృందం సభ్యులు మరియు స్థానిక అధికారులతో మాట్లాడిన జాయింట్ కలెక్టర్, ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. సరిహద్దు ప్రాంతాల గుండా ఓటర్లను ప్రభావితం చేసేందుకు తరలించే ఎలాంటి అక్రమ నగదు, మద్యం, ఉచిత బహుమతులు లేదా ఇతర నిషేధిత వస్తువులు జిల్లాలోకి ప్రవేశించకుండా 24 గంటలూ డేగకన్ను ఉంచాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

రవాణా అవుతున్న నగదుకు సంబంధించి సక్రమమైన ఆధారాలు లేకపోతే వెంటనే సీజ్ చేసి, వివిధాధానాల ప్రకారం ఉన్నతాధికారులకు నివేదించాలని వెల్లడించారు. అలాగే తనిఖీల సమయంలో ప్రయాణికులకు లేదా అత్యవసర సేవలకు ఎలాంటి అనవసర ఆటంకాలు కలగకుండా, సిబ్బంది అత్యంత బాధ్యతాయుతంగా మరియు సౌమ్యంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. చెక్ పోస్ట్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని, ప్రతి వాహన వివరాలను క్షణాల్లో నమోదు చేసేలా రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడాలని చూస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఉచిత, న్యాయబద్ధమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలు మరియు అధికారులు సహకరించాలని కోరారు.

ఈ తనిఖీ లో బాగంగా జాయింట్ కలెక్టర్ వెంట గుడ్లూరు తహసీల్దార్ రవి, ఎస్.ఎస్.టి బృందం సభ్యులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## దోర్నాలలో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

తెదేపా విజయం ఖాయం

– యువ నాయకుడు కందుల రోహిత్



దోర్నాల, అక్టోబర్ 29: మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ చైర్మన్ అభ్యర్థి కందుల రామిరెడ్డి విజయమే లక్ష్యంగా ఆయన తనయుడు కందుల రోహిత్ ప్రచార బరిలోకి దిగారు. ఎంపీటీసీ–1 అభ్యర్థిని గుంటూరు అనూషతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. పెద్ద దోర్నాలలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ షేక్ మాబు, మాజీ సర్పంచ్ పెచ్చ హరిగోపాల్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అమ్మవారి శాల వీధి నుంచి మెట్ట బజార్ వరకు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. కూటమి అభ్యర్థుల తరఫున కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఎన్నికల సమాచారం చూడండి జడ్పీటీసీ అభ్యర్థి కందుల రామిరెడ్డిని గెలిపించేందుకు సైకిల్ గుర్తుపై, ఎంపీటీసీ–1 అభ్యర్థిని గుంటూరు అనూషకు గాజు గ్లాసు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి విజయాన్ని అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు జేడీ లక్ష్మయ్య, పబ్బతి, మురళి, పండు తదితరులు పాల్గొన్నారు.

# 32వ వార్డులో అరుణ జ్యోతి ప్రచార జోరు!

## - ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించిన టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి
## - చైర్మన్ అభ్యర్థి పి.ఎస్. మంజునాథ్, అరుణ జ్యోతికి మద్దతుగా ప్రచారం

హిందూపురం,అక్టోబర్ 29
హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డులో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అరుణ జ్యోతి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె అభ్యర్థిస్తున్నారు. ఈ ప్రచారంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటూ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను కోరుతున్నారు.మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పి.ఎస్. మంజునాథ్, 32వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అరుణ జ్యోతిలను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పార్టీ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మున్సిపాలిటీ అభివృద్ధికి చేస్తున్న కృషిని కూడా ఓటర్లకు వివరిస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని



కోరుతున్నారు. 32వ వార్డులో అరుణ జ్యోతి తన భర్త సత్తి స్వామితో కలిసి వీధివీధినా పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటున్నారు

. రెండు చేతులు జోడించి నమస్కరిస్తూ తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. స్థానిక ప్రజలతో మమేకమవుతూ సాగుతున్న ఈ ప్రచారంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పి.ఎస్. మంజునాథ్‌తో పాటు తనను గెలిపించాలని అరుణ జ్యోతి ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి. ఆంజనేయులు, సీనియర్ టీడీపీ మహిళా నాయకురాలు విజయలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తం..
# మొక్కజొన్న పంటను కాపాడుకోండి!

**పంట నష్టాన్ని తగ్గించుకునేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**
**హిందూపురం ఆర్ బి కే ఇన్‌చార్జ్ పల్లపు ఎన్. రాజేష్ బాబు సూచన**

హిందూపురం,
ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మొక్కజొన్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, పంట నష్టాన్ని తగ్గించుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హిందూపురం రైతు సేవా కేంద్రం (ఆర్ బి కే) ఇన్‌చార్జ్ పల్లపు ఎన్. రాజేష్ బాబు సూచించారు. మొక్కజొన్న పంట పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలని ఆయన తెలిపారు. పంట కోత అనంతరం ఎండబెట్టిన మొక్కజొన్న కండెలు వర్షానికి తడిస్తే వాటిని వెంటనే కుప్పలుగా వేయకుండా, గాలి బాగా ప్రసరించే ప్రదేశంలో ఆరబెట్టుకోవాలని సూచించారు. తడిసిన మొక్కజొన్న కండెలను టార్పాలిన్లతో కప్పేటప్పుడు గాలి ప్రసరణకు ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షపు నీరు లోపలికి చేరకుండా రక్షణ కల్పిస్తూనే, కండెల్లోని తేమ బయటకు వెళ్లేలా చూడాలన్నారు. అధిక తేమ కారణంగా మొక్కజొన్నకు బూజు పట్టే ప్రమాదం ఉందని, తద్వారా పంట నాణ్యత దెబ్బతినడంతో పాటు రైతులకు ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని వివరించారు. రైతులు తమ పొలాలు, కోత అనంతరం నిల్వ చేసిన మొక్కజొన్న కండెలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని రాజేష్ బాబు కోరారు. తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వర్షాల వల్ల కలిగే పంట నష్టాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని తెలిపారు.

# అంబేద్కర్ నగర్‌లో వైసీపీ జెండా ఎగురవేస్తాం!

**ప్రజల ఆశీర్వాదంతో 38వ వార్డులో విజయం సాధిస్తాం**
**వైసీపీ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి ధీమా**





హిందూపురం, అక్టోబర్ 29
హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో అంబేద్కర్ నగర్ (38వ వార్డు)లో ప్రజల ఆశీర్వాదంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని వైసీపీ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 38వ వార్డులో వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆమె, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షాజియా పాల్గొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ రోడ్‌షోలో జై జగన్ ‘ఫ్యాన్ గుర్తుకే మన ఓటు’ అంటూ నినాదాలు చేశారు. రోడ్‌షోకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా దీపిక వేణు రెడ్డి మాట్లాడుతూ, 38వ వార్డు వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి నాగేంద్ర కుమార్ విద్యావంతుడని, ప్రజా సమస్యలపై పోరాడే తత్వం, వాటి పరిష్కారానికి కృషి చేసే నిబద్ధత ఆయనకు ఉన్నాయని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేసే నాగేంద్ర కుమార్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షాజియాను కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్ అభ్యర్థి నాగేంద్ర కుమార్‌తో పాటు చైర్మన్ అభ్యర్థి షాజియాకు ప్రజలు మద్దతు పలకాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాను ఎలాంటి వాంఙ్మూలం ఇవ్వలేదు

హైదరాబాద్,తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ లగచర్ల ఘటనలో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసులో చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న నరేందర్ రెడ్డిని గురువారం న్యాయవాదులు కలిశారు. వారి ద్వారా కోర్టుకు నరేందరెడ్డి అఫిడవిట్ పంపించారు. నేను పోలీసులకు ఎలాంటి వాగ్మూలం ఇవ్వలేదు.

# సింగిరెడ్డిపల్లిలో వైసీపీ ప్రచారానికి ప్రజల స్పందన!

**52వ వార్డు అభ్యర్థి రాధమ్మ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం**
**ప్రచారంలో పాల్గొన్న దీపిక వేణు రెడ్డి, చైర్మన్ అభ్యర్థి షాజియా**



హిందూపురం, అక్టోబర్ 29 హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని సింగిరెడ్డిపల్లి గ్రామంలో 52వ వార్డు వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి రాధమ్మ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రచార కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గురువారం నిర్వహించిన ప్రచారంలో వైసీపీ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షాజియా పాల్గొన్నారు. 52వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రాధమ్మతో పాటు చైర్మన్ అభ్యర్థి షాజియాకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ,
ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ ఓటర్లను అభ్యర్థించారు.రాధమ్మ గెలుపు కోసం నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో వైసీపీ శ్రేణులు చురుగ్గా పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన లభిస్తోందని పార్టీ నాయకులు తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు హిందూపురంలో బాలకృష్ణ భారీ ర్యాలీ.. బహిరంగ సభ

**ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**
**వాల్మీకి సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ**



హిందూపురం, అక్టోబర్ 29
హిందూపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో ఈ కార్యక్ర మాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు టీడీపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి.ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయం తెలిపిన వివరాల మేరకు నేడు మధ్యాహ్నం 2.45 గంటలకు పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగనుంది. అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా.. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఈ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే బాలకృష్ణ పాల్గొననున్న ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం పిలుపునిచ్చింది.
ఎన్నికల ప్రచారానికి ముగింపు దశలో నిర్వహించనున్న ఈ భారీ కార్యక్రమంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. పట్టణంలో ర్యాలీ, బహిరంగ సభ ద్వారా ఓటర్లను ఆకట్టుకునేందుకు టీడీపీ శ్రేణులు సమాయత్తమవుతున్నాయి.

# 31వ వార్డులో ఉషారాణి ప్రచార జోరు..

**దోశలు వేస్తూ వినూత్న ప్రచారం!**

- గృహిణులతో మమేకమవుతూ జనసేన గాజు గ్లాసు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన
- ఉషారాణికి మద్దతుగా కదులుతున్న మహిళలు

**టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణుల సమష్టి ప్రచారం**



హిందూపురం, అక్టోబర్ 29
హిందూపురం మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా 31వ వార్డులో ఎన్డీఏ కూటమి తరఫున జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్. ఉషారాణి వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. వార్డులోని ప్రజలను నేరుగా కలుసుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా గృహిణులతో మమేకమవుతూ దోశలు వేస్తూ ప్రచారం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

### గృహిణులతో ఆత్మీయంగా మమేకం..

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉషారాణి ఇళ్ల వద్దకు వెళ్లి మహిళలతో ఆత్మీయంగా మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని, గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని గృహిణులను అభ్యర్థిస్తున్నారు. ఆమె వినూత్న ప్రచారానికి మహిళల నుంచి విశేష స్పందన లభిస్తోందని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఉషారాణి వెంట మహిళా లోకం.. 31వ వార్డులోని పలువురు మహిళలు ఉషారాణి ప్రచారంలో పాల్గొంటూ ఆమెకు మద్దతు తెలుపుతున్నారు. గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేస్తామంటూ ఆమె వెంట ప్రచారంలో నడుస్తుండటంతో జనసేన శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మహిళల మద్దతుతో పాటు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ప్రచారం నిర్వహిస్తూ ఉషారాణి విజయానికి కృషి చేస్తున్నారు.

### వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యం..

తనను కౌన్సిలర్‌గా గెలిపిస్తే 31వ వార్డులో నెలకొన్న సమస్యలను మున్సిపల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఉషారాణి హామీ ఇస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వార్డు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తానని వివరిస్తూ ప్రజల మద్దతు కోరుతున్నారు. గట్టి మెజారిటీ సాధించడమే ధ్యేయం..కూటమి పార్టీల సమష్టి కృషితో 31వ వార్డులో గట్టి మెజారిటీ సాధించడమే లక్ష్యంగా ప్రచారం సాగుతోంది. వినూత్న ప్రచార శైలి, గృహిణులతో ఆత్మీయ పలకరింపులు, కూటమి శ్రేణుల ఐక్యతతో ఉషారాణి తన ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. ఈ ప్రచారం ఎన్నికల్లో ఎంతమేర ఫలితాన్నిస్తుందో వేచి చూడాలి.

# పాఠాలు చెప్పిన గురువు.. ప్రజా సేవే లక్ష్యంగా మరో అడుగు!

**●ప్రిన్సిపాల్ పదవికి రాజీనామా.. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ అరంగేట్రం**

**●నిరుపేద కుటుంబం నుంచి పీహెచ్‌డీ వరకు.. విద్యారంగంలో వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శి**

**●పాఠాలు చెప్పిన చేతులే.. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు!**

**●38వ వార్డు అంబేద్కర్ నగర్ వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి ఏ. నాగేంద్ర కుమార్ ప్రస్థానం**





హిందూపురం, అక్టోబర్ 29

ఒకప్పుడు తరగతి గదిలో విద్యార్థులకు భవిష్యత్తుపై ఆశలు నింపిన అధ్యాపకుడు.. మరెందరో యువతకు ఉపాధి బాటలు చూపిన విద్యావేత్త.. ఇప్పుడు అదే అనుభవాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. నిరుపేద కుటుంబంలో జన్మించి, కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి, పీహెచ్‌డీ సాధించి విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఏ. నాగేంద్ర కుమార్.. ప్రస్తుతం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు అంబేద్కర్ నగర్ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

### పేదరికం నుంచి ఉన్నత విద్యావేత్తగా..

సాధారణ కుటుంబంలో పుట్టిన నాగేంద్ర కుమార్‌కు ఉన్నత స్థాయికి చేరుకోవడం వెనుక కృషి, పట్టుదల, విద్యపై ఉన్న మక్కువ ప్రధాన బలాలుగా నిలిచాయి. విద్యను ఆయుధంగా మలుచుకుని ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన, తాను ఎదగడమే కాకుండా తనకు తెలిసిన జ్ఞానాన్ని మరెందరికో పంచాలనే ఆలోచనతో అధ్యాపక వృత్తిని ఎంచుకున్నారు. వివిధ ప్రైవేట్ కళాశాలల్లో లెక్చరర్‌గా, అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడానికే పరిమితం కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం, జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేలా మార్గనిర్దేశం చేయడం తన బోధనలో భాగంగా కొనసాగించారు.

### విద్యతో పాటు ఉపాధికి బాటలు..

కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సమయంలో విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారించారు. వివిధ కంపెనీలను కళాశాలలకు ఆహ్వానించి, వేలాది మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అందేలా కృషి చేసినట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

విద్యార్థులు కేవలం పట్టాలు పొందడమే కాకుండా, స్వతంత్రంగా నిలబడి కుటుంబాలకు అండగా ఉండాలన్నదే ఆయన ఆశయంగా ఉండేది. విద్య ద్వారా వ్యక్తి ఎదుగుదలతో పాటు కుటుంబం, సమాజం కూడా అభివృద్ధి చెందుతాయనే నమ్మకంతో ఆయన విద్యారంగంలో తన సేవలను కొనసాగించారు.

### కరోనా కష్టకాలంలోనూ సేవా దృక్పథం..

కరోనా మహమ్మారి సమయంలో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న వేళ, తనకు తోచిన విధంగా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన గురించి తెలిసినవారు చెబుతున్నారు. ప్రిన్సిపాల్‌గా వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహిస్తూనే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నించారు. ఇతరుల కష్టాలను అర్థం చేసుకోవడం, అవసరమైన సమయంలో తన వంతు సహాయం అందించడం వంటి లక్షణాలు ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న ఆసక్తిని ప్రతిబింబిస్తున్నాయని ఆయన మద్దతుదారులు పేర్కొంటున్నారు.

### పదవి కంటే ప్రజాసేవే ముఖ్యమంటూ..

విద్యారంగంలో బాధ్యతాయుతమైన ప్రిన్సిపాల్ పదవిలో కొనసాగుతున్న నాగేంద్ర కుమార్, ప్రజలకు మరింత చేరువగా సేవ చేయాలనే సంకల్పంతో ఆ పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఇది తనకు కొత్త ప్రయాణమని, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతోనే కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నారని ఆయన వర్గీయులు వివరిస్తున్నారు. రాజకీయాల్లో పదవులు ఆశించడం కంటే ప్రజల నమ్మకాన్ని సంపాదించడం ముఖ్యమనే ఆలోచనతో ముందుకు సాగుతున్న నాగేంద్ర కుమార్, తన విద్యా అనుభవాన్ని, పరిపాలనా పరిజ్ఞానాన్ని వార్డు అభివృద్ధికి ఉపయోగించాలనే లక్ష్యంతో ఉన్నారు.

### ప్రతి ఇంటి సమస్య.. కౌన్సిల్‌లో ప్రతి గళం కావాలి!

అంబేద్కర్ నగర్‌లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, కౌన్సిల్‌లో ప్రస్తావించడం, పరిష్కారానికి నిరంతరం ప్రయత్నించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు నాగేంద్ర కుమార్ మద్దతుదారులు చెబుతున్నారు. వార్డులోని ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేయాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. చిన్న పదవైనా సరే.. దానికి ఉన్న బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తే ప్రజలకు మేలు చేయవచ్చనే ఆలోచనతో ఆయన ఎన్నికల బరిలో నిలిచారు. విద్యారంగంలో విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన అనుభవం, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్న పరిచయం ప్రజాసేవలో ఉపయోగపడతాయని ఆయన మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### విద్యార్థులకు స్ఫూర్తి.. ప్రజాసేవలో కొత్త ప్రయాణం!

నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యావంతుడిగా ఎదగడం.. వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేయడం.. యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రయత్నించడం.. విపత్కర పరిస్థితుల్లో నిరుపేదలకు అండగా నిలవడం.. ఇప్పుడు ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టడం.. నాగేంద్ర కుమార్ ప్రస్థానంలోని ముఖ్యమైన ఘట్టాలుగా ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ఒక ఉపాధ్యాయుడి బాధ్యత తరగతి గదితో ముగిసిపోదు.. సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగితే ఆ సేవ మరింత విస్తృతమవుతుందనే భావనతో నాగేంద్ర కుమార్ తన కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన అనుభవంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే ఆయన సంకల్పం ఎంతవరకు కార్యరూపం దాలుస్తుందనేది ప్రజాప్రతినిధిగా ఆయన చేసే పనులపై ఆధారపడి ఉంటుంది. అంబేద్కర్ నగర్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, వార్డుకు మెరుగైన సౌకర్యాల కల్పన దిశగా ఆయన చేసే ప్రయత్నాలే ఆయన ప్రజాసేవకు అసలైన కొలమానాలుగా నిలవనున్నాయి.

# అభివృద్ధే ధ్యేయం.. ప్రజాసేవే లక్ష్యం!

**25వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా మట్ట అజిత్ ప్రచారం**

**ఇంటింటికీ పర్యటన.. ప్రజా సమస్యలపై ఆరా.. తనకు అవకాశం కల్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి**



హిందూపురం, అక్టోబర్ 29

వార్డు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా హిందూపురం మున్సిపల్ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన మట్ట అజిత్ 25వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. వార్డు అభివృద్ధికి తనకు ఒక అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా మట్ట అజిత్ ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడుతున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రజలు ప్రస్తావించిన అంశాలను సావధానంగా వింటూ, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెబుతున్నారు. వార్డులోని ప్రతి ప్రాంతానికి ఉన్న అవసరాలను గుర్తించి, ప్రజల సూచనల మేరకు అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నదే తన ఆలోచనగా అజిత్ పేర్కొంటున్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా, ఎన్నికల అనంతరం కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రయత్నిస్తానని భరోసా ఇస్తున్నారు.

### ప్రజల నమ్మకమే తన బలమంటూ

ప్రజాప్రతినిధిగా అవకాశం లభిస్తే వార్డు అభివృద్ధి కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తానని అజిత్ తెలిపారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చే సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి, సాధ్యమైన పరిష్కారాల కోసం కృషి చేస్తానని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రయత్నిస్తానన్నారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా వార్డు పరిస్థితులపై స్పష్టత వస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. తనపై ప్రజలు ఉంచే నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

### త్రిముఖ పోటీతో 25వ వార్డుపై ఆసక్తి

హిందూపురం పట్టణంలోని 25వ వార్డులో టీడీపీ అభ్యర్థి ఇందాద్, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కల్పనతో పాటు మట్ట అజిత్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఈ వార్డులో 2,500 మందికి పైగా ఓటర్లు ఉన్నట్లు అజిత్ తెలిపారు. వార్డు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తనకు మద్దతు తెలిపి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరుతున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తాననే హామీతో అజిత్ నిర్వహిస్తున్న ప్రచారం 25వ వార్డులో ఎన్నికల సందడిని పెంచుతోంది.

# హిందూపురంలో బాలకృష్ణ ఎన్నికల వ్యూహం .. మెజారిటీ సీట్లే లక్ష్యం!

**కుల సంఘాల పెద్దలు, మేధావులతో వరుస సమీక్ష సమావేశాలు**

**చైర్మన్ అభ్యర్థితో పాటు 52 మంది కౌన్సిలర్ల గెలుపే ధ్యేయం**

**క్షేత్రస్థాయిలో టీడీపీ ప్రచారం.. ప్రజల మద్దతుపై కూటమి ధీమా**

హిందూపురం, అక్టోబర్ 29

హిందూపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడనున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తన వ్యూహాలకు మరింత పదును పెడుతోంది. ఒకవైపు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థితో పాటు 52 మంది కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహిస్తుండగా.. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనదైన శైలిలో ఎన్నికల సమీక్షలకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే బాలకృష్ణ తన కార్యాలయంలో వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు, విద్యావంతులతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ చైర్మన్ అభ్యర్థితో పాటు 52 మంది కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయా వర్గాల ప్రముఖులకు సూచిస్తున్నట్లు తెలుస్తోంది.

### ప్రచారంలో జోరు.. గెలుపుపై ధీమా!

హిందూపురం పట్టణంలోని వివిధ వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు ఇంటింటి ప్రచారం, రోడ్‌షోలు, సమావేశాలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రచార కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని టీడీపీ శ్రేణులు చెబుతున్నాయి. ప్రజల్లో పార్టీకి అనుకూల వాతావరణం ఉందని, ఈసారి మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలు సాధిస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**వసుంధరాదేవి విస్తృత ప్రచారం..**

ఇదిలా ఉండగా, గత మూడు రోజులుగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరాదేవి మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన వార్డుల్లో రోడ్‌షోలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆమె చేసిన ప్రచారం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

### మెజారిటీ స్థానాలే లక్ష్యంగా వ్యూహరచన!

ప్రచారానికి చివరి దశ చేరుకోవడంతో బాలకృష్ణ క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షిస్తూ, వివిధ సామాజిక వర్గాల ప్రముఖులతో సమావేశాల ద్వారా పార్టీ విజయావకాశాలను బలోపేతం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. చైర్మన్ పదవితో పాటు అత్యధిక కౌన్సిలర్ స్థానాలను గెలుచుకుని మున్సిపాలిటీలో బలమైన ఆధిక్యం సాధించాలనే లక్ష్యంతో టీడీపీ ముందుకు సాగుతోంది. ప్రచారంలో కనిపిస్తున్న ఉత్సాహం ఓట్లుగా ఎంతవరకు మారుతుందో, ఓటర్లు ఎవరికి పట్టం కడతారో ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.



## 23 ఏళ్ల భూ వివాదానికి తెర..

### తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో విజయం




హైదరాబాద్, అక్టోబరు 29
మియాపూర్ భూవివాదంపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చరిత్రాత్మక విజయం వరించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ సర్వే నంబర్లు – 100, 101లోని భూములపై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 550 ఎకరాలకు పైగా ఉన్న ఈ భూములపై ప్రైవేట్ వ్యక్తుల అప్పీళ్లను సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా కొట్టివేసింది. ఈ వివాదాస్పద భూములు పూర్తిగా ప్రభుత్వానివేనని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్ ధర్మాసనం స్పష్టం చేసింది.
1912 నాటి సర్వే రికార్డుల ప్రకారమే ఈ భూములు 'సర్కారీ పోరంబోకు' కిందకు వస్తాయని సుప్రీంకోర్టు వెల్లడించింది. 2003 నాటి ఉమ్మడి హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ప్రైవేటు వ్యక్తుల పిటిషన్లను ధర్మాసనం తోసిపుచ్చింది. తెలంగాణ ప్రభుత్వ భూములను కైవసం చేసుకునేందుకు జరిగిన ప్రైవేట్ వ్యక్తుల ప్రయత్నాలు చెల్లవని స్పష్టం చేసింది. సరైన పర్యవేక్షణ లేక గత 23 ఏళ్లుగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న సంచలనాత్మక భూవివాదానికి తెరపడింది.

## మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి!



దక్షిణ అండమాన్ సముద్రం, పరిసర ప్రాంతాలపై అల్పపీడనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే 24 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ అండమాన్ సముద్రం, ఆనుకుని ఉన్న నికోబార్ దీవులపై సుస్పష్టమైన అల్పపీడనంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. శనివారం ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్ర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వెల్లడించారు. దీని ప్రభావంతో ఆది, సోమవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని తెలిపారు.భారీ వర్షాలతో వంశధార, నాగావళి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నందు నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం (30-10-2026) అల్లూరి, తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ; మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా కురిసే అవకాశం ఉందన్నారు.శనివారం (31-10-2026) విజయనగరం, కృష్ణా, నంద్యాల, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ; మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఆదివారం (01-11-2026) కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు , పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అల్లూరి, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.సోమవారం (02-11-2026) పోలవరం జిల్లాలో భారీ వర్షాలు, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

## రైతు లేనిదే రాజ్యం లేదు.. దేశానికి అసలైన వెన్నెముక రైతు

హైదరాబాద్ సమాజానికి అన్నం పెట్టే రైతన్నే ఈ దేశానికి అసలైన వెన్నెముక అని, ప్రతి రైతు తన సంతానాన్ని గర్వంగా వ్యవసాయ రంగం వైపు నడిపించే రోజులు రావాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు ఆకాంక్షించారు. శిల్పకళా వేదికలో 'వైజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక 'కిసాన్ మహారాజ్ అవార్డ్స్' వేడుకలో హరీశ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి విచ్చేసిన ఆయన.. తెలుగు రాష్ట్రాల నడ్మ నుంచి వచ్చిన ఉత్తమ రైతులకు అవార్డులు అందజేసి అభినందించారు.

# ట్రంప్ దాడుల హెచ్చరికల వేళ..




ఇరాన్‌పై ట్రంప్ మరోసారి దాడులకు సిద్ధమవుతున్న వేళ అగ్రరాజ్య రక్షణ శాఖలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పెంటగాన్‌లో అత్యున్నత స్థాయి సైనిక వ్యూహకర్తగా వ్యవహరిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ బ్రెట్ సిల్వియాను రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పదవి నుంచి తొలగించారు. ఈ విషయాన్ని బుధవారం రక్షణ శాఖకు సంబంధించిన ఓ అధికారి తెలిపారు. అయితే తొలగింపునకు గల కారణాలను ఉన్నతాధికారులు వెల్లడించలేదని ఆయన చెప్పారు. ప్రస్తుతం సిల్వియా స్థానాన్ని భర్తీ చేయలేదని వివరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి సైనిక దాడులకు కాలు దువ్వుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**సైనిక వ్యూహాల్లో కీలక బాధ్యతలు..**

అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్‌లో వ్యూహాలు, ప్రణాళికలు, విధానాల విభాగానికి సిల్వియా నేతృత్వం వహించారు. దేశాధ్యక్షుడికి, జాయింట్ చీఫ్స్ చైర్మన్‌కు సైనిక వ్యూహాలకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించడం, సమన్వయం చేయడం ఈ విభాగం ప్రధాన బాధ్యత. సుమారు 32 ఏళ్ల సైనిక సేవా అనుభవం ఉన్న సిల్వియా గతంలో 101వ ఎయిర్‌బోర్న్ డివిజన్ కమాండర్‌గా పనిచేశారు. కాగా ఈ పదవి నుంచి తొలగింపునకు గురైన రెండో జనరల్‌గా ఆయన నిలిచారు. గతంలో ఈ బాధ్యతలు నిర్వహించిన జోసెఫ్ మెక్‌గీని కూడా పదవి నుంచి అమెరికా అధికారులు బలవంతంగా తప్పించారు.

**ఇరాన్‌పై దాడులకు రంగం సిద్ధమవుతోందా?**

ఇరాన్‌పై యుద్ధాన్ని ముగింపు దశకు తీసుకెళ్తామని ట్రంప్ గతంలో ప్రకటించారు. వచ్చే వారం జరిగే మధ్యంతర ఎన్నికల అనంతరం మరోసారి దాడులు చేపట్టే అవకాశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో పశ్చిమాసియాలోని అమెరికా మిత్రదేశాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించినట్లు సమాచారం.

# విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధా గెలుపు.. ఎంపీ కేశినేని థీమా

విజయవాడ, అక్టోబర్ 29: విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధా భారీ మెజార్టీతో గెలుస్తారని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీ సమీపించిన వేళ ఎంపీ పలు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జిల్లాలో కూటమి పార్టీల నేతలు సమన్వయంతో పని చేస్తున్నారని చెప్పారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో ఎక్కడా రెబెల్స్ లేకుండా చూశాం. అయినా అక్కడక్కడా కొంతమంది పోటీలో రెబెల్స్‌గా ఉన్నారు. వారు తీరు మార్చుకోకుంటే.. పార్టీల నుంచి సస్పెండ్ చేస్తాం' అని ఎంపీ కేశినేని శివనాథ్ హెచ్చరించారు.
అనంతరం ఈ ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధిస్తుందని కేశినేని శివనాథ్ చెప్పారు. 'మాకు ఉన్న సర్వేల ప్రకారం విజయవాడలోని మేయర్‌గా వంగవీటి రాధా గెలవబోతున్నారు. అలాగే నగరంలోని 86 వార్డుల అభ్యర్థులూ విజయం సాధించబోతున్నారు. కూటమి ప్రభుత్వంలో చెప్పినవన్నీ చేశాం. అభివృద్ధి చేసి చూపించాం. 26వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం. శాశ్వత నివాస, యాజమాన్య హక్కులు కల్పించి, 40 ఏళ్ల సమస్యలను పరిష్కరించాం. అందుకే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలే నిర్ణయించారు' అని ఆయన పేర్కొన్నారు.

**వైసీపీ మాట్లాల్లో నిజం ఉండదు..**

ఈ సందర్భంగా వైసీపీపై ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు చెప్పే మాట్లాల్లో ఏదీ నిజం ఉండదని, అన్నీ అబద్ధాలే ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో కాంట్రాక్టర్లకు డబ్బులు కూడా చెల్లించలేదని ఆరోపించారు.
విజయవాడలో క్లీన్ స్వీప్.. బుద్దా వెంకన్న గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ కార్పొరేషన్‌లో కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయబోతున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. వంగవీటి రాధా మేయర్ అభ్యర్థి కావడం కూటమికి కలిసి వచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కార్పొరేషన్‌ను అవినీతిమయంగా మార్చారని ఆరోపించారు.

**రెండేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి.. గద్దె అనురాధ**

చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీల కలయికతో ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని టీడీపీ నాయకురాలు గద్దె అనురాధ అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిందని కొనియాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసమైందని ఆరోపించారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి పాలనకు రెఫరెండంగా భావిస్తున్నామని చెప్పారు.

# భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం..మంత్రి పొంగులేటి



భద్రాచలం(తెలుగు ప్రభ): శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పనులను వేగవంతం చేసిందని అన్నారు. గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్న అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ,జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి ఆలయం చుట్టూ జరుగుతున్న పునరుద్ధరణ, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఉత్తర ద్వార దర్శనం పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఆర్ అండ్ బి, దేవాదాయ శాఖల ఉన్నతాధికారులు ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. అధికారానికి యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధి పనులపై నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ప్రధాన ఆలయాలను అనుసంధానిస్తూ ప్రత్యేక ఆలయ పర్యాటక మార్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలంతో పాటు మార్గంలోని ఇతర ఆలయాలను కూడా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భద్రాచలం ఆలయ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని, ఇదే వేగంతో పనులు కొనసాగితే నిర్దేశిత గడువు కంటే సుమారు పది రోజుల ముందుగానే పూర్తి చేయగలమనే విశ్వాసం ఉందని తెలిపారు.ఇప్పటికే కొన్ని స్లాబుల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, రాతి కట్టడాలకు సంబంధించిన ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి వెల్లడించారు. నవంబర్ 15 నుంచి రాతి కట్టడాల పనులను ప్రారంభించి, వాటిని క్షేత్రస్థాయిలో ప్రతిష్ఠించే ప్రక్రియను చేపట్టనున్నట్లు తెలిపారు. మిగిలిన కాంక్రీట్ పనులతో పాటు మాడవీధులకు సంబంధించిన పనులను కూడా సమాంతరంగా కొనసాగిస్తామని చెప్పారు. ఆలయం ఒకవైపు, నివాస ప్రాంతాలు మరోవైపు ఉండటంతో కొండపై రాతిని తొలగించే పనులను అత్యంత జాగ్రత్తగా చేపట్టాల్సి వస్తోందని మంత్రి వివరించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్లు 24 గంటల పాటు కష్టపడి పనిచేస్తూ ప్రాజెక్టు పురోగతికి కృషి చేస్తున్నారని అభినందించారు.
ోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, పుష్కర ఘాట్ల నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు. భద్రాచలం పట్టణంలో స్థానిక వర్షాల కారణంగా వరదనీరు నిలిచిపోకుండా, సులభంగా బయటకు వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే పలుమార్లు ముఖ్యమంత్రి, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఇందుకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామని, ఆ పనులను కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భద్రాచలం ఆలయంతో పాటు పట్టణాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి, గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# స్విగ్గీ, జొమాటోకు పోటీగా ఫ్లిప్‌కార్ట్..

## ఆగస్టు 15 నుంచి ఫుడ్ డెలివరీ రంగంలోకి..

ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ త్వరలో ఆహార డెలివరీ రంగంలోకి కూడా అడుగుపెట్టనుంది. ఇప్పటికే ఆన్‌లైన్ షాపింగ్, క్విక్ కామర్స్ సేవలు అందిస్తున్న సంస్థ ఆగస్టు 15వ తేదీ నుంచి బెంగళూరులో పైలట్ ప్రాజెక్ట్‌గా ఫుడ్ డెలివరీ సేవలను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది.ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ త్వరలో ఆహార డెలివరీ రంగంలోకి కూడా అడుగుపెట్టనుంది. ఇప్పటికే ఆన్‌లైన్ షాపింగ్, క్విక్ కామర్స్ సేవలు అందిస్తున్న సంస్థ ఆగస్టు 15వ తేదీ నుంచి బెంగళూరులో పైలట్ ప్రాజెక్ట్‌గా ఫుడ్ డెలివరీ సేవలను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం దేశంలో ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో జొమాటో, స్విగ్గీ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇటీవల రాపిడో కూడా 'ఓన్లీ' పేరుతో ఈ రంగంలోకి ప్రవేశించగా, ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ కూడా పోటీకి సిద్ధమవుతోంది
ప్రస్తుతం జొమాటో, స్విగ్గీలు రెస్టారెంట్లు, హోటళ్ల నుంచి 16 నుంచి 30 శాతం వరకు కమిషన్ వసూలు చేస్తున్నాయి. అయితే ఫ్లిప్‌కార్ట్ మాత్రం రెస్టారెంట్ల నుంచి సుమారు 10 శాతం కమిషన్ మాత్రమే వసూలు చేయాలని యోచిస్తోంది. తక్కువ కమిషన్‌తో ఎక్కువ రెస్టారెంట్లను ఆకర్షించాలన్న వ్యూహాన్ని సంస్థ అమలు చేస్తోంది. మొదటి దశలో బెంగళూరులో సేవలను ప్రారంభించిన తర్వాత వినియోగదారుల స్పందనను బట్టి ఇతర నగరాలకూ విస్తరించాలని ఫ్లిప్‌కార్ట్ ప్రణాళిక రూపొందించింది ఫుడ్ డెలివరీ విభాగం కోసం ఫ్లిప్‌కార్ట్ ప్రత్యేకంగా మరో యాప్‌ను తీసుకురాబోతోంది. (ఖీశ్రీఅజూఎఖీ ూబస్త్రబర్ 15 శ్రీఖబఅఎష్ట్ర). ఇప్పటికే రెస్టారెంట్లను భాగస్వాములుగా చేర్చే ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఫుడ్ డెలివరీ రంగంలో పోటీ పెరిగితే వినియోగదారులకు మెరుగైన ఆఫర్లు, తక్కువ డెలివరీ ఛార్జీలు లభించే అవకాశం ఉంది. అదే సమయంలో రెస్టారెంట్లకు కూడా తక్కువ కమిషన్ కారణంగా అదనపు ప్రయోజనం చేకూరే అవకాశముంది.

# ఐటీ రిటర్నులు ఈ-వెరిఫై చేసుకోండిలా..




ఐటీ రిటర్నుల ఫైలింగ్ ముగిసింది. ఇప్పటికే చాలా మంది తమ రిటర్నులు ఫైల్ చేసి ఉంటారు. అయితే మనం ఫైల్ చేసిన రిటర్న్ సరిగా ఉందా? లేదా? ఏమైనా తప్పులు ఉన్నాయి? అనే విషయాలను ఎలక్ట్రానిక్ (ఈ)-వెరిఫై చేసుకోవాల్సిన అవసరం ఉంది. రిటర్న్ ఫైల్ చేసిన నెల రోజుల లోపు ఈ-వెరిఫై పూర్తి చేయాలి. తప్పొప్పులు, తేడాలు ఉంటే వాటిని సవరించి నెల రోజుల లోపు మళ్లీ ఫైల్ చేయాలి. ఒకవేళ మీ రిటర్నులో తప్పులు, పొరపాట్లు ఉంటే ఐటీ శాఖ..ఆ రిటర్న్‌ను ఇన్‌వ్యాలిడ్ లేదా ఇన్‌కంప్లీట్ జాబితాలో పెట్టే ప్రమాదం ఉంది. అదే జరిగితే మీకు రావలసిన రిఫండ్ ప్రాసెస్ ప్రక్రియ కూడా ఆలస్యమవుతుంది.
ఈ-వెరిఫికేషన్ ఎలా?
ముందుగా ఈ-ఫైలింగ్ పోర్టల్ అఅఎశీఎఱుఱ.స్త్రశీజ.అఅ కు వెళ్లి 'ఈ-వెరిఫై రిటర్న్'పై క్లిక్ చేయాలి.
తరువాత మీ పాన్ నంబరు, అసెస్‌మెంట్ ఇయర్, అక్‌నాలెడ్జ్‌మెంట్ నంబరు ఎంటర్ చేయాలి.ఒకవేళ అన్ని వివరాలు లేకపోతే పాన్ నంబరు, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయి 'మై అకౌంట్'లోకి వెళ్లి 'ఈ-వెరిఫై రిటర్న్'పై క్లిక్ చేయాలి.

# అల్యూమినియం ఫాయిల్‌లో ఉంచిన ఆహారాలను తింటున్నారా.. అయితే జాగ్రత్త..



అల్యూమినియం ఫాయిల్ ప్రస్తుతం ప్రతి ఇంట్లో కనిపించే వంటింటి వస్తువుగా మారింది. భోజనం ప్యాక్ చేయడం, గ్రిల్ చేసిన చేపలు, చికెన్, కూరగాయలు వండడం వంటి అనేక పనులకు దీనిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అయితే అల్యూమినియం ఫాయిల్‌లో ఆహారాన్ని ఎక్కువసేపు ఉంచడం లేదా అందులోనే వండడం వల్ల కొంత అల్యూమినియం ఆహారంలోకి చేరే అవకాశం ఉంటుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా పుల్లని, మసాలా ఎక్కువగా ఉండే ఆహారాల విషయంలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అల్యూమినియం పాత్రలను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇవి తక్కువ ధరలో లభించడం, శుభ్రం చేయడం సులభం కావడం వల్ల చాలామంది వీటినే ఎంచుకుంటున్నారు. సాధారణంగా అల్యూమినియం పాత్రల్లో వంట చేయడం వల్ల పెద్దగా ప్రమాదం ఉండదని భావించినప్పటికీ, అల్యూమినియం ఫాయిల్‌లో ఆహారాన్ని ఎక్కువసేపు చుట్టి ఉంచడం మాత్రం ఆరోగ్యానికి హానికరంగా మారే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

### ఏం జరుగుతుంది..

అల్యూమినియం స్వల్ప పరిమాణంలో శరీరంలోకి వెళ్లినా సాధారణంగా అది శరీరం నుంచి బయటకు వెళ్లిపోతుంది. అందువల్ల తక్కువ స్థాయిలో దీనికి గురికావడం పెద్దగా హానికరం కాదు. అయితే చాలామంది సిఫార్సు చేసిన పరిమితికి మించి అల్యూమినియాన్ని పరోక్షంగా తీసుకుంటున్నారని పరిశోధనలు సూచిస్తున్నాయి. మొక్కజొన్న, ఉప్పు, పసుపు రంగు చీజ్‌లు, కొన్ని మూలికలు, మసాలా దినుసులు, టీ వంటి పదార్థాల్లో కూడా అల్యూమినియం కొంతమేర ఉంటుంది. తాగునీటిని శుద్ధి చేయడానికి ఉపయోగించే అల్యూమినియం సల్ఫేట్ కూడా దీనికి ఒక ఉదాహరణ. కొన్ని పరిశోధనల్లో అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్న వారి మెదడు కణజాలంలో అల్యూమినియం స్థాయిలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. అలాగే అల్యూమినియం మెదడు కణాల ఎదుగుదలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని, ఎముకల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారిలో సమస్యలను మరింత పెంచే అవకాశాలు ఉంటాయని కొన్ని అధ్యయనాలు తెలియజేశాయి.

### ఈ ఆహారాలతో ఇంకా అధికం..

ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔూూ) తెలిపిన ప్రకారం అల్యూమినియం ఫాయిల్‌లో వండిన ఆహారంలో అల్యూమినియం అనుమతించిన పరిమితిని మించి చేరే అవకాశం ఉందని వెల్లడైంది. ముఖ్యంగా టమాటా, నిమ్మరసం, వెనిగర్ వంటి పుల్లని పదార్థాలు లేదా మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారాల్లో ఈ ప్రక్రియ మరింత వేగంగా జరుగుతుంది. ఆమ్ల స్వభావం కలిగిన ఆహారం అల్యూమినియం పొరను కరిగించి ఆహారంలో కలిసేలా చేస్తుంది. బేక్ చేసే వంటకాల కోసం అల్యూమినియం ఫాయిల్‌కు బదులుగా గాజు (గ్లాస్‌వేర్) లేదా పింగాణీ (పోర్సిలైన్) పాత్రలను ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇవి ఆహారంతో రసాయనిక ప్రతిచర్యలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉండటంతో సురక్షితమైన ప్రత్యామ్నాయాలుగా చెబుతున్నారు.
చల్లని ఆహారాన్ని అల్యూమినియం ఫాయిల్‌లో చుట్టి ఉంచడం సాధారణంగా సురక్షితమే అయినప్పటికీ, అది కూడా ఎక్కువసేపు ఉంచకూడదు. ఆహారం ఎంత పుల్లగా లేదా మసాలా ఎక్కువగా ఉంటే అంతే వేగంగా అల్యూమినియం అందులోకి చేరే అవకాశం ఉంటుంది.

### అల్యూమినియం పాత్రల సంగతేంటి..

అల్యూమినియం పాత్రల విషయానికి వస్తే.. వాటి ఉపరితలంపై సహజంగా ఏర్పడే ఆక్సైడ్ పొర ఆహారంలోకి అల్యూమినియం చేరకుండా కొంత రక్షణ కల్పిస్తుంది. అయితే పాత్రలను గట్టిగా రుద్ది శుభ్రం చేయడం వల్ల ఈ రక్షణ పొర తొలగిపోయే అవకాశం ఉంటుంది. అలాంటి సందర్భాల్లో పాత్రలో కొద్దిసేపు నీటిని మరిగించడం ద్వారా మళ్లీ సహజ ఆక్సైడ్ పొర ఏర్పడి రక్షణ కల్పిస్తుంది. అందువల్ల అల్యూమినియం ఫాయిల్‌లో ఆహారాన్ని ఎక్కువసేపు నిల్వ చేయకుండా ఉండటం మంచిది. ముఖ్యంగా పుల్లని, మసాలా ఎక్కువగా ఉండే ఆహారాలను అల్యూమినియం ఫాయిల్‌లో వండడం లేదా ఎక్కువసేపు చుట్టి ఉంచడం ఆరోగ్యానికి హానికరంగా మారే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు

# వయస్సు పెరిగే కొద్దీ తగ్గే మెటబాలిజం..

## దీన్ని పెంచుకోవాలంటే ఏం చేయాలి..?



వయసు పెరుగుతున్న కొద్దీ శరీరంలోని జీవక్రియల (మెటబాలిజం) వేగం సహజంగానే తగ్గుతుంది. చిన్నతనంలో సులభంగా జీర్ణమయ్యే ఆహారం, పెరుగుతున్న వయసులో అంత తేలికగా జీర్ణం కాకపోవడంతోపాటు బరువు కూడా త్వరగా పెరిగే అవకాశం ఉంటుంది. నిద్రలేమి, ధూమపానం, మద్యం సేవించడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి అలవాట్లు కండరాల పరిమాణాన్ని తగ్గించి మెటబాలిజాన్ని మరింత మందగింపజేస్తాయి. అయితే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం ద్వారా జీవక్రియల వేగాన్ని మెరుగుపరచుకోవచ్చు. కారంగా ఉండే ఆహారం తీసుకోవడం మెటబాలిజాన్ని పెంచడంలో కొంతవరకు సహాయపడుతుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. మిరపకాయల్లో ఉండే క్యాప్సైసిన్ అనే పదార్థం కొవ్వు ఎక్కువగా ఉన్న ఆహారం వల్ల వచ్చే అదనపు బరువును తగ్గించడంలో ఉపయోగపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం ఒక గ్రాము మిరపకాయ ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మరో అధ్యయనం ప్రకారం ఐదు గ్రాముల మిరపకాయలు తీసుకోవడం వల్ల సుమారు 30 నిమిషాల పాటు మెటబాలిజం దాదాపు 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని తేలింది.

### కార్డియో వ్యాయామాలు, ప్రోటీన్లు..

కార్డియో వ్యాయామాలు కేలరీలను కరిగించడంలో ఉపయోగపడితే, వెయిట్ ట్రైనింగ్ కండరాల పరిమాణాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కొవ్వుతో పోలిస్తే కండరాలు ఎక్కువ కేలరీలను ఖర్చు చేస్తాయి. వృద్ధులపై నిర్వహించిన ఒక అధ్యయనంలో 16 వారాల పాటు రెసిస్టెన్స్ ట్రైనింగ్ చేయడం వల్ల శరీరంలోని కొవ్వు తగ్గడంతోపాటు మెటబాలిజం కూడా మెరుగుపడినట్లు గుర్తించారు. కొన్ని పరిశోధనల్లో ఈ వ్యాయామం మహిళల్లో మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం కూడా మెటబాలిజాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రోటీన్ కండరాల నిర్మాణాన్ని, సంరక్షణను ప్రోత్సహిస్తుంది. దీంతో శరీరం విశ్రాంతి సమయంలో కూడా ఎక్కువ కేలరీలను ఖర్చు చేసే అవకాశం ఉంటుంది. ప్రోటీన్లను ఎక్కువగా తీసుకునే వారిలో విశ్రాంతి సమయంలో జీవక్రియల వేగం అధికంగా ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

### అల్పాహారాన్ని కచ్చితంగా తీసుకోవాలి..

ఉదయం అల్పాహారాన్ని ఎప్పుడూ మానేయకూడదు. ముఖ్యంగా ప్రోటీన్ అధికంగా ఉండే పోషకాహారం తీసుకోవడం వల్ల రోజంతా అనవసరంగా చిరుతిండ్లు తినాలనే కోరిక తగ్గుతుంది. మధ్య మధ్యలో తీసుకునే చిరుతిండ్లలో ఎక్కువగా చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు ఉండే అవకాశం ఉంటుంది. బ్రిటన్‌లో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం నిద్రలేచిన రెండు గంటలలోపు అల్పాహారం తీసుకునే వారు రోజంతా ఎక్కువ కేలరీలను ఖర్చు చేసే అవకాశం ఉంటుందని వెల్లడైంది. తగినంత నీరు తాగడం కూడా మెటబాలిజాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.
నీరు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంతోపాటు కడుపు నిండిన భావన కలిగించి అతిగా తినకుండా చేస్తుంది. ముఖ్యంగా చల్లని నీటి కంటే గోరువెచ్చని లేదా గది ఉష్ణోగ్రతలో ఉండే నీటిని తాగడం మరింత ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# బరువు పెరుగుతామనే భయం ఉందా..




బరువు పెరుగుతామనే భయంతో చాలామంది కొన్ని ఆహారాలను పూర్తిగా దూరం పెడుతుంటారు. అయితే అన్ని ఆహారాలు ఒకేలా ఉండవు. జీరో కేలరీ ఆహారాలు అంటూ ఏవీ లేకపోయినా, కొన్ని ఆహారాల్లో పీచు (ఫైబర్), ప్రోటీన్ ఎక్కువగా ఉండటం వల్ల అవి ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీంతో ఆకలి తగ్గి, మొత్తంగా తీసుకునే కేలరీల పరిమాణం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా ఇవి శరీరానికి అవసరమైన అనేక పోషకాలను కూడా అందిస్తాయి.
ఉడికించిన బంగాళాదుంపలను చాలామంది అధిక కార్బోహైడ్రేట్లు ఉన్నాయని దూరం పెడతారు. కానీ ఉడికించిన బంగాళాదుంపలు పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారం. ఇవి ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించే ఆహారాల్లో అగ్రస్థానంలో ఉంటాయి. సహాయపడుతుంది. ఉడికించిన బంగాళాదుంపలను చల్లార్చి మళ్లీ వేడి చేసి తింటే రెసిస్టెంట్ స్టార్చ్ పరిమాణం పెరిగి మరింత ప్రయోజనం కలిగించే అవకాశం ఉంటుంది.

### కోడిగుడ్లు, చేపలు..

గుడ్లు శరీరానికి అవసరమైన దాదాపు అన్ని కీలక పోషకాలను అందించే ఆహారం. ఒక గుడ్డులోని ప్రోటీన్‌లో సగం వరకు పచ్చసొనలోనే ఉంటుంది. గుడ్లు ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. ఒక అధ్యయనం ప్రకారం ఉదయం అల్పాహారంగా గుడ్లు తిన్నవారు రోజంతా తక్కువ కేలరీలు తీసుకున్నట్లు, కూడా ఇతరులతో పోలిస్తే తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. చేపల్లో ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు, అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి.

# అది సీక్వెల్ కాదు, అక్కడితోనే క్లోజ్..

## ధనుష్ 'ఓం' సినిమాపై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్!




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ - 'అమరన్' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి వెల్లడించిన ఆసక్తికరమైన విషయాలు సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి.

'ఓం' చాప్టర్ 1, చాప్టర్ 2 సినిమాల మధ్య ఎలాంటి సంబంధం లేదని దర్శకుడు స్పష్టం చేశారు. ఈ సినిమా టైటిల్‌లో 'చాప్టర్ 1' అని ఉన్నప్పటికీ, ఇది రెండు భాగాలుగా కొనసాగే సీక్వెల్ కాదని, మొదటి భాగంతోనే ఈ కథ పూర్తిగా ముగిసిపోతుందని ఆయన వెల్లడించారు. అలాగే తాము ఈ చిత్రాన్ని కేవలం ఒక భాషలో మాత్రమే కాకుండా, ద్విభాషా చిత్రంగా ప్లాన్ చేయనప్పటికీ.. తమిళ మరియు తెలుగు ప్రేక్షకులు ఇద్దరూ దీన్ని తమ సొంత స్ట్రెట్ సినిమా అనే అనుభూతిని పొందుతారని ధీమా వ్యక్తం చేశారు.

ఈ చిత్రంలో నటీనటుల పాత్రలు అంత్యంత ప్రత్యేకంగా ఉంటాయని దర్శకుడు తెలిపారు. ముఖ్యంగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి (ఏఎస్‌పీ నిత్యా రెడ్డి పాత్రలో) మరియు టాలెంటెడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల ఇద్దరి పాత్రలు వారి ఇప్పటివరకు చేసిన సినిమాలకు, వారి కంఫర్ట్ జోన్‌కు పూర్తిగా భిన్నంగా, అవుట్ అండ్ అవుట్ కొత్తగా ఉంటాయని పేర్కొన్నారు.

ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ధనుష్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, దిగ్గజ నటుడు నసీరుద్దీన్ షా వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వండర్‌బార్ ఫిలింస్ మరియు ఆర్‌టేక్ స్టూడియోస్ పతాకాలపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# సినిమా న్యూస్




## బౌన్స్ బ్యాక్ అవ్వాలా? ఎందుకు?'.. ట్రోలింగ్‌కు కత్రినా కైఫ్ గట్టి సమాధానం!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ తన శరీరాకృతిపై వస్తున్న విమర్శలకు స్పందించారు. ప్రసవం తర్వాత మహిళల శరీరంలో ఎన్నో మార్పులు వస్తాయని, అలాంటి సమయంలోనూ పాత రూపంతో పోలుస్తూ విమర్శించడం సరైంది కాదనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన జీవితంలోని అందమైన దశను ఆస్వాదించడంపైనే దృష్టి పెట్టాలనుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రసవం తర్వాత మహిళలు వెంటనే మునుపటి శరీరాకృతికి తిరిగి రావాలనే ఒత్తిడిపై ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. కత్రినా కైఫ్, ఆమె భర్త విక్కీ కౌశల్ ఇటీవల అంబానీ కుటుంబం నిర్వహించిన గణేశ్ చతుర్థి వేడుకలకు హాజరయ్యారు. బహిరంగంగా కనిపించడంతో ఆ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. అయితే కొందరు నెటిజన్లు ఆమె ప్రస్తుత రూపాన్ని గతంలో ఉన్న రూపంతో పోలుస్తూ వ్యాఖ్యలు చేశారు. ప్రసవం తర్వాత బరువు పెరిగారంటూ విమర్శలు చేయడంతో ఈ వ్యవహారం చర్చకు దారితీసింది.



## భారీ సాహసానికి పూనుకున్న శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్.. ఒకేసారి నాలుగు క్రేజీ చిత్రాల డిస్ట్రిబ్యూషన్!

ప్రముఖ తెలుగు చిత్ర నిర్మాణ, పంపిణీ సంస్థ 'శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్' (ఎస్‌వీసీ) మరో భారీ సాహసానికి సిద్ధమైంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నేతృత్వంలోని ఎస్‌వీసీ సంస్థ, రాబోయే రోజుల్లో ఏకంగా మూడు భారీ సినిమాల డిస్ట్రిబ్యూషన్ హక్కులను దక్కించుకుని సంచలనం సృష్టించింది. ఒకేసారి నాలుగు భారీ చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి రంగం సిద్ధం చేస్తోంది. ఈ జాబితాలో దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'రామాయణ్' (ఎఎఎఅఅ) తో పాటు, కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న క్రేజీ మూవీ 'సీన్' (ఎఎవఅవ) టాలీవుడ్ యువ సామ్రాట్ నాగ చైతన్య నటిస్తున్న సరికొత్త చిత్రం 'వృషకర్మ' (ఎతీబంష్ట్రుఎఒతీఒ) అలాగే రష్మిక మందన్నా నటించిన మైసా(వీఎఒఒ) సినిమాలు ఉన్నాయి. ఈ నాలుగు భారీ ప్రాజెక్టులను ఎస్‌వీసీ సంస్థ పంపిణీ చేయబోతుండటంతో టాలీవుడ్ వర్గాల్లో మరియు సినీ పరిశ్రమలో ఈ వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. అగ్రశ్రేణి నిర్మాణ సంస్థగా పేరున్న ఎస్‌వీసీ, ఈ చిత్రాల ద్వారా డిస్ట్రిబ్యూషన్ రంగంలో తన హవాను మరింత చాటుకోవడానికి ప్రణాళికలు రచిస్తోంది.




## 'కల్ట్' రిలీజ్ ట్రైలర్.. రక్తపాతం, భయంకరమైన హత్యలతో విశ్వక్ సేన్ విశ్వరూపం!




టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ మరోసారి దర్శకుడిగా తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కల్ట్' ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. భారతీయ సినిమాలో తొలి స్లాషర్ చిత్రంగా ప్రచారం పొందుతున్న ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్ లభించింది. థియేటర్లలో విడుదలకు కొన్ని గంటల ముందు చిత్రబృందం రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. కత్తిపోట్లు, కోతలు, భయపెట్టే సన్నివేశాలతో నిండిన ఈ ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన తొలి ట్రైలర్‌లో సినిమా నేపథ్యాన్ని పరిచయం చేస్తూ, ఓ పార్టీలో జరిగే హింసాత్మక ఘటనల గురించి చూపించారు. తాజాగా వచ్చిన రిలీజ్ ట్రైలర్‌లో మాత్రం విశ్వక్ సేన్ పోషించిన డీఎస్పీ సంకల్ప్ నాయక్ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. గోవాలో స్థానికులు స్థానికేతరులను, ముఖ్యంగా తెలుగు వారిని ఇబ్బందులకు గురిచేయడాన్ని సంకల్ప్ సహించడు. వారిని రక్షించాలనే ఉద్దేశంతో గోవాకు వెళ్లిన అతడి చుట్టూ కథ తిరుగుతుంది. ట్రైలర్ చివర్లో పార్టీలో అతడు సాగించే హత్యాకాండను చూపించారు. యాక్షన్‌తో పాటు స్లాషర్ తరహా సన్నివేశాలు ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

## బిగ్ బాస్‌హౌస్‌లో ఇన్ని ఇబ్బందులా

బుల్లితెర ప్రేక్షకులను అలరిస్తున్న బిగ్ బాస్ తెలుగు సీజన్ 10లో




రోజురోజుకూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కంటెస్టెంట్ల మధ్య గొడవలు, టాస్కులు, భావోద్వేగాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అయితే తెరపై కనిపించే సందడి వెనుక కంటెస్టెంట్లు ఎదుర్కొనే ఇబ్బందులు మాత్రం చాలామందికి తెలియవు. తాజాగా షో నుంచి బయటకు వచ్చిన దక్షి గుత్తికొండ హౌస్‌లో తమకు ఎదురైన అనుభవాలను వెల్లడించారు. ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. బిగ్ బాస్ వీకెండ్ ఎపిసోడ్స్‌లో కంటెస్టెంట్లు అందంగా ముస్తాబై కనిపిస్తుంటారు. దీంతో వారికి మేకప్ చేసేందుకు ప్రత్యేక సిబ్బంది ఉంటారా? రెడీ అవ్వడానికి ఎలాంటి సదుపాయాలు కల్పిస్తారు? అనే ప్రశ్నలు ప్రేక్షకుల్లో తలెత్తుతుంటాయి.